# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 11-12-2025 పేజీలు : 05




# అభివృద్ధికి పట్టం కట్టండి

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్యే జిఎస్ఆర్

చిట్యాల( ప్రజా జ్యోతి) డిసెంబర్10 :

అభివృద్ధికి పట్టం కట్టి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండని నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ కోరారు బుధవారం మండలంలోని లక్ష్మీమ్ పూర్ తండా, ఒడితల, కొత్తపేట, జడల్ పేట, నైన్ పాక, చల్లగరిగ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మండల నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, గ్రామస్తులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ తీసి, గ్రామ కూడళ్లలో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.

మిగతా 5లో...



# సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం..

**మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలు**

**పంచాయతీల వారీగా ఏర్పాటు చేసిన అధికారులు**

**-భారీ బందోబస్తు నడుమ బ్యాలెట్ పెట్టెల తరలింపు : ఎంపీడీవో ఎల్ భాస్కర్**

గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 10 :

మండలంలో నేడు నిర్వహించే పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో ఎల్ భాస్కర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో బుద్ధారం గ్రామపంచాయతీ ఏకగ్రీవ మయింది. అదేవిధంగా 158 వార్డులకు గాను 15 వార్డులు బుద్ధారం 12 గణపురం 03 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 17 గ్రామ పంచాయతీల్లో 146 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ నిర్వహణలో భాగంగా 175 ప్రిసైడింగ్ అధికారులు, 275 పోలీస్ సిబ్బంది నాలుగు రూట్లకు గాను పది బస్సులను ఏర్పాటు చేసి ఎన్నికల సామాగ్రి తరలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాటు చేశామని ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని మధ్యాహ్న భోజనం అనంతరం రెండు గంటలకు ఎన్నికల లెక్కింపు ప్రారంభమవుతుందని సర్పంచ్ వార్డు సభ్యుల ఫలితాలు వచ్చిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

మిగతా 2లో...



# భద్రకాళి బండ్ పనులను త్వరగా పూర్తి చేయండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి బండ్ పై అభివృద్ధి పనుల పరిశీలన

వరంగల్ సిటీ, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి): భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్ పై తుది దశకు చేరుకున్న నిర్మిత పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు సూచనలు చేశారు.

మిగతా 4లో...

# సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం.. మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలు

**పంచాయతీల వారీగా ఏర్పాటు చేసిన అధికారులు**

**-భారీ బందోబస్తు నడుమ బ్యాలెట్ పెట్టెల తరలింపు : ఎంపీడీవో ఎల్ భాస్కర్**





**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 10 :** మండలంలో నేడు నిర్వహించే పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో ఎల్ భాస్కర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో బుద్ధారం గ్రామపంచాయతీ ఏకగ్రీవమయింది. అదేవిధంగా 158 వార్డులకు గాను 15 వార్డులు బుద్దారం 12 గణపురం 03 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 17 గ్రామ పంచాయతీల్లో 146 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ నిర్వహణలో భాగంగా 175 ప్రిసైడింగ్ అధికారులు, 275 పోలీస్ సిబ్బంది నాలుగు రూట్లకు గాను పది బస్సులను ఏర్పాటు చేసి ఎన్నికల సామాగ్రి తరలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాటు చేశామని ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని మధ్యాహ్న భోజనం అనంతరం రెండు గంటలకు ఎన్నికల లెక్కింపు ప్రారంభమవుతుందని సర్పంచ్ వార్డు సభ్యుల ఫలితాలు వచ్చిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. అదేవిధంగా పోలి చిట్టీలు లేకున్నా 18 రకాల గుర్తింపు కార్డులను ఓటు వేసేందుకు అవకాశం కల్పించారని ఇందులో ఓటర్ కార్డు ఆధార్ కార్డు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్ కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డ్ ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలుఇండియన్ పాస్పోర్ట్ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డుదివ్యాంగుల గుర్తింపు కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం రేషన్ కార్డు ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం ఫ్రీడం ఫైటర్ ఐ.డి కార్డ్ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు ఉపయోగించుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు.





# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

**- స్వేచ్ఛ,నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం**

**- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ అన్నారు.ములుగు జిల్లా పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు,ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్,క్విక్ రెస్పాన్స్ టీమ్స్,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని,పోలీస్ పికెట్లు, మొబైల్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామనితెలిపారు.గుంపులు గుంపులుగా తిరగడం, గొడవలకు,బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు,మద్యం,బహుమతుల పంపిణీ,ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు శాంతి యుతంగా,ధైర్యంగా స్వేచ్ఛా యుత వాతావరణంలో తమ ఓటుహక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు వచ్చి వెళ్ళే మార్గాల్లో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలని అన్నారు.ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమాచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీ -02, సీఐ-06, ఎస్సైలు - 33తో పాటు సుమారు 400 సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం



చిట్యాల మండల కేంద్రం కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కల్వచర్ల రాము తండ్రి కల్వచర్ల కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ ఆధ్వర్యంలో 19 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు అల్లం రవీందర్,మండలం యూత్ అధ్యక్షులు తొటం నవీన్, జిల్లా మండల నాయకులు పాంద్రాల స్వామి, భైరం భద్రయ్య, పెరుమాండ్ల రవి,అల్లం తిరుపతి, ఆరెపల్లి సమ్మయ్య, వేణువంక శ్రీదేవి,వెజ్జు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- అధికారుల హెచ్చరిక**



**ఆత్మకూరు, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆత్మకూరు మండలంలోని సమస్త గ్రామ పంచాయతీలలో పోటీ చేస్తున్న సర్పంచి మరియు వార్డు సభ్యులకు బుధవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు ఎన్నికల వ్యయము నకు సంబంధించిన ఒకరోజు శిక్షణా శిబిరము ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనది. అభ్యర్థులు ఎట్టి పరిస్థితులలోనూ ఎన్నికల నియమాలని ఉల్లంఘించకూడదని అలాగే నిబంధనల మేరకు మాత్రమే అభ్యర్థి ఖర్చు చేయవలసి ఉంటుందని ప్రత్యేక పరిశీలకులుగా వచ్చిన జిల్లా ఎన్నికల వ్యయ అధికారి దేవేందర్ తెలిపినారు. ఎవరైనా అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన పక్షంలో కఠినమైన చర్యలు తీసుకోవడం తప్పదని మండల తహసిల్దార్, ఎన్నికల నోడల్ అధికారులు తెలిపారు. రాత్రి వేళ ప్రచారం, డబ్బు, బహుమతుల పంపిణీ, మద్యం సరఫరా, అనుమతి లేని ర్యాలీలు, ఓటర్లపై ఒత్తిడి వంటి చర్యలు పూర్తిగా నిషేధమని వారు స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసినట్లు, ఎవరైనా నియమావళి ఉల్లంఘనలను గమనించిన వెంటనే హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, సహాయక వ్యయ పరిశీలకులు అశోక్ అశోక్, ఎంపీఓ యోగిత, వివిధ గ్రామాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి స్టేజ్ టు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సూరంపేట ఉపసర్పంచ్ ఏకగ్రీవం



**శాయంపేట డిసెంబర్ 10 ప్రజా జ్యోతి :** మండలంలోని సూరంపేట ఉపసర్పంచ్ పదవికి తహరాపూర్ క్లస్టర్ లో ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో గోప్పు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో ఫణీంద్ర తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన సూరం శశి పాల్ రెడ్డి సర్పంచ్ గా ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.

# సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

**పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి**

**సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర**

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 10:** సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మొగుళ్లపల్లి, గణపురం మండలాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధనలు పాటించాలని సూచించారు.. పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న మెటీరియల్‌ను పూర్తిగా సక్రమంగా అందించాలని, సిబ్బంది మెటీరియల్ పరిశీలించాలని తెలిపారు.మెటీరియల్ పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా ఎన్నికలు జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్

**రాయపర్తి డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:**
గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లనుజిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి తో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు.వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రాయపర్తి జెడ్పీహెచ్ఎస్ లో, ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరు తెన్నులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్



కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటుచేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు పరిశీలించారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, నోడల్ అధికారులు సురేఖ, రవిశంకర్, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, స్థానిక అధికారులు ఉన్నారు.

# సజావుగా ఎన్నికల నిర్వహణ చెక్ లిస్ట్ చూసుకోవాలి

**ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

నేడు జరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, లింగాల ఘనపూర్, జాఫర్ ఘడ్, రఘునాథ్ పల్లి మండలాల్లో నేడు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణి ని పరిశీలించారు. ముందుగా ఘన్పూర్ లోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. మైక్రో అబ్జర్వర్ లతో మాట్లాడి పలు సూచనలు చేసారు. అనంతరం చిల్పూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్లి ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బా క్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజ నం కల్పించాలని



విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడా లన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పా ర్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాం టి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం రఘునాథ్ పల్లి జడ్పీ సెకండరి స్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ లతో మాట్లాడి రేపు వారి విధులను క్షుణ్ణం గా వివరించారు. పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన భోజన సదుపాయాన్ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్వయంగా పరిశీలించి పోలింగ్ సిబ్బందికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వెంకన్న, గోపిరాం, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్, సూరారం, మహదేవ్‌పూర్ మరియు కాళేశ్వరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను వేగవంతం చేయాలని సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలను ఆదేశించారు. రైతులు తీసుకువస్తున్న ధాన్యం తేమ శాతం రోజువారీగా నిర్ధారించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను తప్పనిసరిగా 24 గంటలలోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మాయిశ్చర్ అప్‌డేషన్ రిజిస్టర్ మరియు డైలీ ప్రొక్యూర్మెంట్ అప్‌డేషన్ రిజిస్టర్లను పరిశీలించి, రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత మరియు సమయానుకూల సంరక్షణకు సంబంధించి అవసరమైన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జఫర్ గడ్ మండల కేంద్రంలో పోలీసుల కవాతు



**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 10.12.2025**
పంచాయతీ పోరుకు అంతా సిద్ధం కాగా జనగామ జిల్లా పోలీస్ కమిషనర్ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని మెయిన్ రోడ్ గాంధీ సెంటర్ మీదుగా పలు వీధులలో పోలీస్ బేటాలియన్ తో కవాత్ చేశారు.తదనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ రేపు జరుగబోయే తొలివిడత పంచాయతీ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు సజావుగా సాగడం కోసం అన్ని గ్రామాల్లో పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్, సాయంత్రానికి ఫలితాలు వచ్చే వరకు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్త్ పగడ్బందిగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏసీపీలు నాగరాజు అంబటి నర్సయ్య సీఐ లు శ్రీనివాస్ రావు సంతోష్ కుమార్ జఫర్ గడ్ ఎస్ ఐ రమారావు మరియు ఇతర మండలాల ఎస్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు శాంతి యుతంగా జరిగేలా కృషి చేయాలి

**-ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**ప్రజాజ్యోతి-ములుగు పల్లి (డిసెంబర్ 10):**
మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు



శాంతియుతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ సూచించారు. బుధవారం మండలకేంద్రంతో పాటు ఇస్సిపేట సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లనుసందర్శించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగేందుకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన

**ప్రజాజ్యోతి-ములుగు పల్లి (డిసెంబర్ 10):**
గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలాల్లో పోలింగ్



మెటీరియల్ పంపిణీ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్రతో పాటు వేర్వేరుగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్ డి ఓ రవి బుధవారం పరిశీలించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధనలు పాటించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న మెటీరియల్‌ను పూర్తిగా సక్రమంగా అందించాలని, సిబ్బంది మెటీరియల్ పరిశీలించాలని తెలిపారు.మెటీరియల్ పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా ఎన్నికలు జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత,ఎంపిడిఓ సురేందర్ పాల్గొన్నారు.

# ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో ఈనెల 11, 14,17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. **1) ఓటర్ కార్డు 2) ఆధార్ కార్డు 3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్ 5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 6) డ్రైవింగ్ లైసెన్స్ 7) పాన్ కార్డ్ 8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు9) ఇండియన్ పాస్పోర్ట్10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు13) దివ్యాంగుల గుర్తింపు కార్డు14) పట్టాదార్ పాస్ పుస్తకం15) రేషన్ కార్డు 16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు**వీటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యస్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# జిల్లా ఎస్పీని కలిసిన ములుగు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

**- మహా మేడారం జాతరలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అందించాలి**

**- ములుగు ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ను బుధవారం ములుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..గత మహ జాతరలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలు బాగున్నాయని అభినందించారు. గతంలో ఒకే చోట మంచినీటి పంపిణీ జరిగిందని,రానున్న మేడారం మహాజాతరలో రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృతంగా చేస్తూ రెండు మూడు చోట్ల మినరల్ వాటర్ కేంద్రాలు ఏర్పాటు చేసి సేవలందించాలని కోరారు. ఎస్పీ అభినందిస్తూ మీరు చేసే ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాలకు తగిన ఏర్పాట్లుచేస్తామని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ..రెడ్ క్రాస్ సొసైటీ ములుగు ఆధ్వర్యంలో గత మేడారం జాతరలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ చేయడం జరిగిందని,రానున్న మహా జాతరలో రెండు లేదా మూడు చోట్ల భక్తులకు మినరల్ వాటర్ పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ చుంచు రమేష్,పాలక మండలి సీనియర్ సభ్యుడు కొట్టె రాజి రెడ్డి,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన డిఎం అండ్ హెచ్ ఓ



**వరంగల్ సిటీ, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలు ఇల్లందు, ఉప్పరపల్లి లలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి 16 సంవత్సరాల వయసు వరకు గల బాలబాలికలకు గర్భిణీ స్త్రీలకు అందించవలసిన వ్యాక్సినేషన్ నిర్దేశించిన సమయానుకూలంగా నిర్వహించి వంద శాతం వ్యాక్సిన్ పూర్తి చేయాలని కోరారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రజలకు అందించవలసిన సేవల పైన అవగాహన కల్పించి పరీక్షలు చికిత్సలు చేయాలని అన్నారు. చలికాలంలో చిన్నపిల్లలకు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఎక్కువ ఉద్భవించే అవకాశం ఉంటుంది. కాబట్టి వారికి చలి %శ్రీ%కి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని తెలిపినారు. ఈ సమయములో చర్మవ్యాధులు వ్యాప్తి చెంది అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చర్మ సంబంధిత ఏ సమస్యలు ఉన్న ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. ఆశ కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ఉద్యోగ సమయ ధర్మాన్ని పాటించి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని ఎవరైనా అతిక్రమిస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారులు, సీసీ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు పాటించాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు**



**ఖానాపూర్/నవంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం బుధరావుపేట, మంగళ వారి పేట పరిధిలోని బోటి మీది తండా కు చెందిన కాంగ్రెస్ నాయకులను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ాంగ్రెస్పార్టీనుంచిబహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బుధరావుపేటకు చెందిన పల్స రమేష్, అనిత, బోటి మీది తండాకు చెందిన భూక్య రాము లను కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నుంచి బహిష్కరించామన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలు పాటించని ఎవరినైనా ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. వీరితో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

# బాధితులకి ఆర్థిక సహాయం అందజేత

**- ఎల్లవేళలా అండగా ఉంటున్న భరోసా కేంద్రం**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం పోలీస్ మహిళా భద్రతా విభాగంలో భాగంగా మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు భరోసా సెంటర్ లను ఏర్పాటు చేశారు. మహిళలు,పిల్లలు వారు ఎదుర్కుంటున్న లైంగిక అత్యాచార హింసలు వంటి వేధింపులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకొని బాదితులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా పని చేస్తున్నాయి. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లాలో ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం విజయ వంతంగా పనిచేస్తుంది. సంబంధిత కేసులను త్వరగా, సమర్ధవంతంగా నిర్వహించేలా ఒకే కప్పు కింద వివిధ సేవలను అందించడంతోపాటు మానసిక చికిత్స,కౌన్సిలింగ్, మెడికల్,లీగల్,ప్రాసిక్యూషన్ వంటి సేవలు భరోసా కేంద్రం అందిస్తుంది. ఇటీవల ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి వివిధ సంఘటనలలో బాధితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ నుండి జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఆదేశాలమేరకు భరోసా నోడల్ ఆఫీసర్ ఈ కిశోర్ కుమార్(డిఎస్పి),ఇంచార్జ్ రాజ్యలక్ష్మి ఎస్సై, సెంటర్ కో ఆర్డినేటర్ అనూష,భరోసా సిబ్బంది భాదితులకి ఆర్థిక సహాయం అంధించడం జరిగింది. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు బాధితులపై చదువుల నిమిత్తం అయ్యే ఖర్చులను ఆర్థిక సహాయంగా ఇస్తానని భరోసా నోడల్ ఆఫీసర్ ఈ. కిశోర్ కుమార్(డిఎస్పీ) తెలపడం జరిగింది. భరోసా సెంటర్ ఇంచార్జి రాజ్యలక్ష్మి. ఎస్సై మాట్లాడుతూ ములుగు జిల్లాలో భరోసా సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు భాదితుల హోమ్ విసీట్లు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# భద్రకాళి బండ్ పనులను త్వరగా పూర్తి చేయండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ తో కలిసి బండ్ పై అభివృద్ధి పనుల పరిశీలన**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):** భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్ పై తుది దశకు చేరుకున్న నిర్మిత పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పై చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నందున వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ లు రవి కుమార్, మాధవి లత, ఏ ఈ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగనున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలను శాంతియుతం, పారదర్శకం, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మొత్తం 570 మంది పోలీసు అధికారులు సిబ్బందితో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు లేకుండ అధికారులు, సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా, క్రమశిక్షణతో పనిచేయాలనీ బందోబస్తు సిబ్బందికి అన్ని స్పష్టమైన ఆదేశాలు ఇప్పటికే జారీ చేశామని ఆయన అన్నారు.జిల్లాలోని గణపురం, రేగొండ, గోరుకొత్తపల్లి, మొగలపల్లి మండలాలలో ఏకగ్రీవం అయిన 5 గ్రామపంచాయతీలను మినహాయించి, మొత్తం 86 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పోలింగ్ సక్రమంగా జరిగేలా చూడాలి

## -డిఎస్పీ నారాయణ నాయక్




**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (డిసెంబర్ 10):**
పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా చూడాలని డిఎస్పీ నారాయణ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా బందోబస్త విధులకు వచ్చినటువంటి పోలీసు సిబ్బందికి స్థానిక పోలీసు స్టేషన్ లో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ తో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద చేయాల్సినటువంటి విధుల గురించి సూచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద డ్యూటీ పడినటువంటి సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలాన్నారు. అనుకొని సంఘటన జరిగినప్పుడు సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని పోలింగ్ కేంద్రాల వద్దఎన్నికలకమిషన్సూచనలకు లోబడి విధులు నిర్వహించాలాన్నారు. మండలంలో ఈ సాధారణ ఎన్నికలు సక్రమంగా జరగడానికి సుమారుగా 300 మంది పోలీస్ సిబ్బందికి బందోబస్తు విధులు కేటాయించిన్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మొగులపల్లి, చిట్యాల టేకుమట్ల ఎస్ఐలు బి అశోక్, శ్రవణ్ కుమార్, సుధాకర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సరఫరా పై అవగాహన

**గోదావరిఖని , డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**
నీటి సరఫరా నిర్వహణ పై రామగుండం కార్పొరేషన్ వార్డు అధికారులకు శారదా నగర్ ఉపరితల జలాశయ ఆవరణలో బుధవారం అవగాహన కల్పించారు.క్షేత్ర స్థాయిలో పని చేసే వార్డు అధికారులకు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణ పై అవగాహన కల్పించవల్సిందిగా మగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు నగరంలో రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్న తీరును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి.రామన్ వివరించారు.నగరంలోని 13 ఉపరితల జలశయాల ద్వారా సుమారు 40,500 నల్లా కనెక్షన్స్ కు నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు.ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి మిషన్ భగీరథ ద్వారా మొర్మూర్ పంప్ హౌజ్,అక్కడి నుండి బి పవర్ హౌజ్ గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు ఆ తర్వాత గ్రావిటీ ద్వారా నగరంలోని ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ లకు రక్షిత మంచినీరు సరఫరా అవుతున్న తీరును వివరించారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

**చిట్యాల( ప్రజా జ్యోతి) డిసెంబర్10 :**
అభివృద్ధికి పట్టం కట్టి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండని నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ కోరారు బుధవారం మండలంలోని లక్ష్మీమ్ పూర్ తండా, ఒడితల, కొత్తపేట, జడల్ పేట, నైన్ పాక, చల్లగరిగ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మండల నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, గ్రామస్తులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ తీసి, గ్రామ కూడళ్లలో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్



పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.

# హసన్పర్తి యు.పి.ఎస్.సి కేంద్రంలో ఆరోగ్య సమీక్ష

## -డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అబ్బయ్య సూచనలు

**హసన్పర్తి,డిసెంబర్10(ప్రజాజ్యోతి):**
హసన్పర్తి మండలంలోని యు.పి.ఎస్.సి ఆరోగ్య కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం డాక్టర్ భార్గవ్ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అబ్బయ్య సమీక్ష నిర్వహించారు. కేంద్రంలో అమలులో ఉన్న పలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు.ప్రత్యేకంగా ఎన్సి.డి., క్షయ నియంత్రణ కార్యక్రమాలు తదితర సేవల అమలుపై సమీక్షిస్తూ ప్రతి ఆరోగ్య సిబ్బందీ లక్ష్యాలను సమయానికి పూర్తి చేసి పూర్తి స్థాయి లో ఫలితాలు సాధించాలి అని సూచించారు.ఈ సమావేశంలో ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ రామ్ భార్గవ్, డాక్టర్ కృతిక, డాక్టర్ భరత్, డాక్టర్ మానస, డాక్టర్ మల్లేశం, డాక్టర్ సురేష్, డాక్టర్ విజయ, డాక్టర్ సాయి శ్రీ, సూపర్వైజర్లు లక్ష్మీ, రుతమ్మతో పాటు ఏ.ఎన్.ఎమ్లు, హెల్త్ అసిస్టెంట్లు హాజరయ్యారు.మానసిక వైద్య నిపుణురాలు,



నర్సింగ్ అధికారులు, ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్ ఎల్.టి. జనార్ధన్ కూడా ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

## 782 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేడు జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు సమగ్ర బందోబస్తు ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.?ఉన్నతాధికారులతో సమీక్ష అనంతరం, సీపీ గౌస్ ఆలం ఎన్నికల బందోబస్తు వివరాలను వెల్లడించారు. గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ అనే ఐదు మండలాల పరిధిలోని 92 గ్రామ పంచాయతీల్లోని మొత్తం 866 పోలింగ్ కేంద్రాల కోసం ఈ భద్రతను ఏర్పాటు చేశారు. **బలగాల మోహరింపు 782 మంది సిబ్బంది:**?మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 782 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ ప్రకటించారు.?06 ఏసీపీలు,?19 ఇన్స్పెక్టర్లు,?40 ఎస్సైలు,?392 కానిస్టేబుళ్ళు, 34 హెడ్ కానిస్టేబుల్స్?47 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు (రైట్ గేర్తో)?144 హెూంగార్డ్స్,?100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పటిష్ట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.?ప్రతి పోలింగ్ స్టేషన్లో స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ పహారా ఉండేలా పటిష్ట ప్రణాళికను సిద్ధం చేశారు. **సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి:** సున్నిత/సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత పెంచారు. ఈ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించడానికి వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశారు.?ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, వారి అధీనంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ను కేటాయించారు. (%దీమీూ%) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.?సమాచారం వేగంగా చేరవేసేందుకు వీలుగా ఐదు మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి వైర్ లెస్ కమ్యూనికేషన్ను సిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సలను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# భద్రకాళి దేవస్థానంలో ఎమ్మెల్సీ సురభి వానిదేవి ప్రత్యేక పూజలు

**హనుమకొండ,డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** భద్రకాళి అమ్మవారి ఆశీర్వాదం కోసం మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వానిదేవి బుధవారం భద్రకాళి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆమెను దేవస్థాన అధికారులు సాంప్రదాయ పూర్వకంగా స్వాగతం పలికారు.ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న వానిదేవి, అనంతరం అమ్మవారి గర్భగుడికి చేరుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సిద్ధేశ్వర శర్మ వేద మంత్రోచ్ఛారణ మధ్య అమ్మవారి శేష వస్త్రం, గాజులు, కుంకుమ, ప్రసాదాలను ఎమ్మెల్సీ వానిదేవికి అందజేశారు.ఈ సందర్భంలో దేవస్థానం ధర్మకర్త తొనుపునూరి వీరన్న, సిబ్బంది కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొని వానిదేవికి ఆలయ చరిత్ర, సేవల విస్తరణపై వివరాలు



తెలియజేశారు. భక్తులు ఎమ్మెల్సీని చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కే ఓటేయండి

**–ఎమ్మెల్యే నాగరాజు**

**హసన్‌పర్తి,డిసెంబర్-10(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ"గ్రామాభివృద్ధి మన చేతుల్లోనే ఉంది. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధి కొనసాగుతుంది. ప్రతిపక్షాలు గెలిస్తే పని ఆగిపోతుంది" అని చెప్పారు.సర్కారు అమలు చేస్తున్న పథకాలుగా రైతులకు రుణమాఫీ, సన్నానికి బోనస్, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను వివరించారు.మడిపల్లి గ్రామం లో సర్పంచ్ అభ్యర్థి చిర్ర విజయ్‌కుమార్ గెలిస్తే 50 ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు, గుడి%-%బడి అభివృద్ధి చేపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తదనంతరం అనంతసాగర్ ప్రచారం లో భాగంగా అభ్యర్థి రామంచ వెన్నెల విజయం సాధిస్తే 50 ఇందిరమ్మ ఇళ్లు, గుడి అభివృద్ధికి ఇప్పటికే నిధులు మంజూరైనట్లు తెలిపారు.జయగిరి గ్రామంలో అభ్యర్థి పల్లె దయాకర్ గెలిస్తే 30



ఇందిరమ్మ ఇళ్లు, మహిళల కమ్యూనిటీ హాల్, బతుకమ్మ స్థలం ఏర్పాటు చేస్తామని సీతంపేట గ్రామం లో అభ్యర్థి తోకల వసంత%-%లక్ష్మారెడ్డి గెలిస్తే 50 ఇందిరమ్మ ఇళ్లు, ప్రధాన రహదారి సహా పలు పనులు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలన్నింటిలోనూ కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# గోనెల శరత్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**చల్లా ధర్మారెడ్డి**



**నడికూడ డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** నడికూడ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గోనెల శరత్ బ్యాట్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నడికూడ గ్రామంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సాధ్యం కానీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని అన్నారు.ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయని నిలదీయాలన్నారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు సూచనలు

**శాయంపేట డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థలకు పోటీ చేసే అభ్యర్థులకు మండలంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో ఫణీంద్ర పలు సూచనలు చేశారు. సర్పంచ్ అభ్యర్థులు లక్ష రూపాయలు, వార్డు సభ్యుల అభ్యర్థులు 50 వేల వరకు మాత్రమే ఎన్నికల ఖర్చు చేయాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల



నియమావళిని ఉల్లంఘించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రేవతి, ఎఫ్ ఎస్ టి టీం లీడర్ విజయ్ ఎంపీ ఓ రంజిత్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**-డివైడర్లు ఏర్పాటు చేపించిన ఎమ్మెల్యే నాగరాజు**



**హసన్‌పర్తి, డిసెంబర్-10 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల కేంద్రం లో హసన్‌పర్తి చెరువు సమీప మూలమలుపు వద్ద తరచూ చోటుచేసుకుంటున్న రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేకంగా ముందడుగు వేశారు. మున్సిపల్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో 360 డివైడర్లు ఏర్పాటు చేసే సూచనలు ఇచ్చి పనులు పూర్తి చేయించడంతో ప్రమాదకర ప్రాంతం శాశ్వతంగా సురక్షితమైంది.ఈ సందర్భంగా హసన్‌పర్తి ప్రజలు ఎమ్మెల్యే నాగరాజు తీసుకున్న ప్రజాహిత చర్యను ప్రశంసిస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదవశాత్తు గడ్డి కట్టలు దగ్ధం

**శాయంపేట డిసెంబర్ 10 ప్రజా జ్యోతి :** మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన గుండారపు రాజయ్య కొప్పుల నుండి వరంగల్ కు డిసిఎంలో గడ్డి కట్టలు తరలిస్తుండగా వసంతాపూర్ శివారులో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి గడ్డి కట్టలు తగలబడ్డాయి. అప్రమత్తమైన డిసిఎం డ్రైవర్ ఫైర్ స్టేషన్ సమాచారం అందించారు. ఈలోగా స్థానికులు ఇండ్ల వద్ద ఉన్న చిన్నపాటి మోటార్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అనంతరం ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. డిసిఎం కు ఎలాంటి నష్టం జరుగలేదని, గడ్డి కట్టలు తగలబడడంతో దాదాపు లక్షకు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు రాజయ్య వాపోయాడు.



# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**ఆత్మకూరు, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండలంలో నీరుకుళ్ళ, పెద్దాపూర్, అక్కంపేట, ఆత్మకూరు గ్రామాలలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉత్తమ అభ్యర్థులను సర్పంచ్ స్థానాలకు ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలమైందని, ఆ పార్టీ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. మండలంలోని గ్రామాలలో ఏనాడు జరగని అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందని గుర్తు చేశారు. గ్రామాలలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తున్నది ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని అన్నారు.పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

